ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 15.11.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. 2030 నాటికి తెలంగాణను దేశ ఏరో ఇంజిన్ రాజధానిగా సంసిద్ధం అవుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

2. రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వేంకటస్వామి అన్నారు..

3. రాష్ట్ర కేబినెట్ సోమవారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగే సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకున్నారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. రానున్న 2-3 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ మేర తగ్గే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

శ్రీధర్ బాబు

2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా సంసిద్ధం అవుతుందని ఇది తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇవాళ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియాస్ ఏరోస్పేస్ & డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్' కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రపంచంతో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల భాగస్వామ్యంతో "ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్"ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు సమగ్ర రోడ్డు మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా 'భారత్' లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్' రంగం కీలక పాత్ర పోషించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

PN

**వివేక్ వెంకటస్వామి**

రాష్ట్రంలోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల పనితీరులో క్రమశిక్షణను పెంపొందించాల్సిన అవసరం ఉందని, శిక్షణ ఇవ్వడం అనేది శిక్షకుల మొదటి ప్రాధాన్యత అని కార్మిక శాఖ

మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈరోజు MCR HRDలో ఏటీసీల ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏటీసీలకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏటీసీల ద్వారా వేలాది మందికి ఉపాధి లభించేలా చూడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి వివేక్ చెప్పారు.

పీఎస్

స్పీకర్ విచారణ

పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న BRS ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఈరోజు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో విచారణ జరిగింది. ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, సంజయ్ లను శాసనసభాపతి గడ్డం ప్రసాద్.. పార్టీ ఫిరాయింపులపై ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేక్ తరపు న్యాయవాదులు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును క్రాస్ ఎగ్జామినేషన్ చేయగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తరపు లాయర్లు పార్టీ ఫిరాయించిన సంజయ్ ను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే పార్టీ ఫిరాయించిన మరో ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ , పోచారం శ్రీనివాసరెడ్డిలను నిన్న విచారణ చేసిన విషయం తెలిసిందే.

DESK

BYPOLL:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్

యాదవ్ ఈరోజు న్యూఢిల్లీలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సాధించిన విజయం, రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై నాయకులు చర్చించినట్లు తెలుస్తోంది. ఉపఎన్నికల్లో రికార్డు స్థాయి విజయానికి రాహుల్ గాంధీ స్పందిస్తూ.. నవీన్ యాదవ్ కు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలియజేశారు.

DESK

కేబినెట్

రాష్ట్ర కేబినెట్ సోమవారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగే సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు నెలకొన్న చట్టపరమైన అంశాలపై మంత్రులతో చర్చించనున్నారు.

PN

PIB

భారత వైమానిక దళానికి చెందిన మూడు IAF విమానాలు సాంకేతిక కారణాలతో కూలిపోయాయని పాకిస్తాన్ సోషల్ మీడియాలో వచ్చిన ప్రచారాన్ని భారత ప్రభుత్వం ఖండించింది. ఈ వార్త అవాస్తమని PIB ఫ్యాక్ట్ చెక్ యూనిట్ స్పష్టం చేసింది. శిక్షణ

సమయంలో ఒక IAF విమానం ప్రమాదానికి గురైందని , ఎటువంటి పౌర ఆస్తి నష్టం జరగలేదని వైమానిక దళం అధికారికంగా తెలిపింది.

NSD

NORTH-EAST

తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 20వ తేదీ నుంచి రెండు విడతల్లో తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్ 2025ను నిర్వహించనుంది. హైదరాబాద్ లోని హైటెక్స్ లో మొదటి వేడుకను, రాజ్ భవన్ లో రెండవ వేడుకలు నిర్వహిస్తారు. హైదరాబాద్ లో ఈరోజు గవర్నర్ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్ మీడియాతో మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం, సాంస్కృతిక కళలను ప్రదర్శించేందుకు.. యువత భాగస్వామ్యంతో ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. తొలి దశలో 300 నుంచి 350 మంది ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీన రాజ్ భవన్ లో నిర్వహించే రెండో దశ కార్యక్రమం, ఆరోగ్యం జీవ శాస్త్రంపై దృష్టి సారిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులతో సహా గవర్నర్లు, కేబినెట్ మంత్రులు పాల్గొంటారు. కాగా,

2025 గవర్నర్ ఎక్సలెన్స్ పురస్కారాలకు రాజ్ భవన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఆయన తెలిపారు. మహిళా సాధికారిత, గిరిజన అభివృద్ధి, గ్రామీణ ఆరోగ్యం, స్వచ్ఛంద రంగాల్లో విశేష కృషి చేసిన సంస్థలు, ప్రతినిధులు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చు.

MSL

సంగారెడ్డి- బిర్సా ముండా

స్వాతంత్ర సమరయోధుడు , గిరిజన నాయకుడు భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి వేడుకలను ఈరోజు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ .. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .. భారత అటవీ జాతుల స్వాతంత్ర పోరాటానికి బిర్సా ముండా ప్రేరణాత్మక చిహ్నమన్నారు . కేవలం 22 ఏళ్ల వయసులోనే బ్రిటీషర్లపై యుద్ధాన్ని ప్రకటించి అటవీ జాతుల హక్కుల కోసం అప్రతిహతంగా పోరాడారని గుర్తుచేశారు.

SANGAREDDY PTC

జన్ జాతీయ దివస్

స్వాతంత్ర్య సమరయోధుడు , గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని ఈరోజు జన్ జాతీయ గౌరవ్ దివస్‌ను ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐటిడిఎ పిఓ చిత్రా మిశ్రా , భగవాన్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన స్మృతులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఐటిడిఎ డిడి దబ్బగట్ల జనార్దన్ ఆకాశవాణి తో మాట్లాడారు.

BITE

మెదక్

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా అని అన్నారు. ఆయన జీవితమే ఆదివాసీ హక్కుల సాధనకు , స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి దాయకం అని గుర్తు చేశారు.

మెదక్ జిల్లా, పి టి సి

WEATHER:

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లాలోని కోహెర్, వికారాబాద్ జిల్లాలోని యాలాలో అత్యల్పంగా 8.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంఘం తెలిపింది. రానున్న 2-3 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర తగ్గే అవకాశం ఉందని ఐఎండీ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అత్యల్పంగా రంగారెడ్డిలోని

శేరిలింగంపల్లిలో 9.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మేడ్చల్ లో 11.9, మారేడ్ పల్లిలో 12.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

PN

CRICKET:

కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసింది. రెండో ఇన్నింగ్స్ ఆట ప్రారంభించిన దక్షిణాఫ్రికా .. 7 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి టెంబా బావుమా 29 పరుగులు.. కార్బిన్ బోష్ ఒక పరుగుతో క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకముందు ఈరోజు భారత్ మొదటి ఇన్నింగ్స్ లో 189 పరుగులకు ఆలౌటింది. కెఎల్ రాహుల్ 39 పరుగులు చేయగా.. వాషింగ్టన్ సుందర్ 29 పరుగులు చేశాడు.

**NSD**

ఐక్యత పాదయాత్ర

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంత్యు త్సవాల సందర్భంగా నాగర్ కర్నూల్ లో జిల్లాస్థాయి ఐక్యత పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్ , జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ , ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డిలు పాల్గొన్నారు. వీరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా గాంధీ పార్క్ వరకు పాదయాత్ర చేశారు.

**SRIDHAR BABU:** State Minister for IT and Industries Duddilla Sridhar Babu said Telangana is positioning itself to become India's 'Aero-Engine Capital' by 2030. Speaking at the 'Empowering Atmanirbhar Bharat: India's Aerospace and Defence Manufacturing Summit' held at the Indian School of Business (ISB) in Hyderabad today, the Minister said the State government was preparing a comprehensive roadmap to develop a globally competitive aerospace and defence ecosystem in collaboration with leading industries and academic institutions. The Minister said the rapid geopolitical developments and supply chain disruptions worldwide have made countries look towards credible and dependable partners like India, and Telangana intends to leverage this shift with focus and preparedness. As part of Telangana's long-term vision, the government is integrating the aerospace and defence sector as a critical component in its goal of becoming a $3 trillion economy by 2047. PN13

**SAJJANAR:** Hyderabad Police Commissioner VC Sajjanar today said the cyber fraudsters created fake Facebook accounts using his name and are sending messages to friends saying, "I'm in trouble, please send money." He quoted an incident in which one of my friends was deceived and transferred 20,000 rupees to a fraudster's account. He cautioned people to never respond to

friend requests or messages asking for money from anyone claiming to be me—or any public official. X7

**VIVEK:** State Labour Minister Dr G.Vivek Venkatswamy today stressed the need to inculcate discipline in the functionality of Advanced Technology Centres (ATCs). Participating in a review meeting on 'How to functionalize ATCs' at MCRHRD at Jubilee Hills in Hyderabad , Vivek said that training the trainers must be the first priority of the technology centers . He said all the principals and trainers need to work passionately for the desirable outcomes. Assuring all necessary support from the state government, the Minister asked the officials to work on ensuring discipline among students. The Minister said his government had set up ATCs across Telangana, aiming to upgrade outdated skill development programmes and improve youth employability. PN10



**HIGH COURT:** The Telangana High Court’s official website was hacked on November 11, briefly redirecting visitors to a gaming site named “BDG slot.” Upon noticing the glitch, registrar T Venkateshwar Rao filed a complaint with the police yesterday and also alerted Telangana Director General of Police (DGP) Shivadhar Reddy. He said that the Telangana High Court’s website is being operated by the National Information Centre (NIC). The registrar said that PDFs containing cause lists, case status information, notices and

administrative information were compromised. The NIC officials have launched an investigation into the matter. PN 9

**BYPOLL:** Chief Minister Revanth Reddy,Deputy Chief Minister Batti Vikramarka, Pradesh Congress Chief Mahesh Goud, and newly elected Jubilee Hills MLA Naveen Yadav met Senior Congress leader and Leader of Opposition in Lok Sabha Rahul Gandhi in New Delhi today. It is understood that the leaders discussed victory in Jubilee Hills by-election and latest political developments in State. Rahul Gandhi responded to landslide victory in by-election and congratulated Naveen Yadav and State Congress. DESK 7

**PIB FACT CHECK:** The Union government has refuted a false claim made by a pro-Pakistan handle that three Indian Air Force (IAF) aircraft crashed within two hours due to unknown electronic interference. The Fact Check Unit of PIB declared the claim as fake and said that the Indian Air Force has officially clarified that it was an IAF training aircraft that crashed during a routine training mission. The IAF further stated that no damage to civilian property has been reported.NSD6

**PM-BIRSA MUNDA:** Prime Minister Narendra Modi and Union Home Minister Amit Shah paid tributes to iconic tribal freedom fighter Bhagwan Birsa Munda on his 150th birth anniversary today. In a social media post, Modi said that on this sacred occasion of Janjatiya Gaurav Divas, the entire nation reverently remembers the unparalleled contribution of Birsa Munda in protecting the pride of the motherland. He added that Birsa Munda’s struggle and sacrifice against the injustices of foreign rule will continue to inspire every

generation. Union Home Minister Amit Shah described Birsa Munda as a symbol of tribal identity, Indian pride, and a great freedom fighter. NSD 9



**WEATHER:** Low temperatures continue to grip Telangana, with a lowest of 8.1°C recorded in Kohir of Sangareddy and Yala of Vikarabad districts. According to Telangana Development Planning Society 11 districts in the State recorded a minimum temperature of less than 10°C. The Meteorological Department (IMD) in its bulletin issued today said minimum temperatures are likely to be below normal by 3°C to 4°C in isolated pockets of the State in the coming two to three days. Temperatures in and around Hyderabad too were low as 9.8°C was recorded in Serilingampally of Rangareddy, 11.9 in Medchal and 12.6 in Maredpally in Hyderabad. PN 10

**CRICKET:** In Men's Cricket, South Africa ended day two of the first Test match against India at 93 for 7 in their second innings at Eden Gardens, Kolkata. Temba Bavuma on 29 and Corbin Bosch on One were at the crease when stumps were drawn this evening. South Africa are leading by 63 runs. Earlier today, India were all out for 189 in their first innings. KL Rahul scored 39 and was the highest run scorer for India in the first innings, while Washington Sundar added 29 runs. After electing to bat first, South Africa were all out for 159 runs in their first innings yesterday. Indian bowlers dominated the innings with Jasprit Bumrah taking five wicket, while Mohammad Siraj and Kuldeep Yadav picked up two wickets each.NSD 10

**CABINET:** The State Cabinet will meet on Monday. The Cabinet under the Chief Minister Revanth Reddy will take a decision on local bodies elections.

The suggestions of the Ministers would be taken on the local bodies' elections apart from discussing the issues including BC Reservations in the local bodies besides its legal implications.PN 5

**AP:** Andhra Pradesh Chief Minister Chandrababu Naidu said the State Skill Development Corporation has partnered with three organisations to offer training in quantum computing. During the 30th CII Partnership Summit in Vizag today the skill development corporation has entered into a partnership with Washington Institute for STEM, Entrepreneurship & Research (WISER), Qubitech Smart Solutions, and QKrishi Quantum to strengthen state's Quantum Technology talent pipeline. He said more than 50,000 learners across State, including students, researchers, and industry professionals will benefit**.(only for Urdu)** DESK8



**NORTHEAST CONNECT:** The State is organising the 1st, two-phased, Telangana North East Connect, Techno- Cultural Festival 2025, from 20 th of this month. The first phase will be held at HITEX and the second phase will be held at Raj Bhavan in Hyderabad. Addressing the media in Hyderabad today, Governor's Priniciple Secretary Dana Kishore elaborated that 300--350 delegates will attend the first phase event a platform mainly to celebrate techno cultural exchanges from various fields and encourage innovation and youth participation. He said the second phase will be held from 25th of this month at Raj Bhavan and focuses on health and life sciences. He further said the two phased Telangana North East Connect will see participation of the Governor and Chief Minister besides ministers of Telangana and also, governors and

ministers of North Eastern States and Sikkim. Further he said the raj Bhavan invites applications for Governor's Awards of Excellence for 2025. He said people and organisations can apply for their outstanding work in Women empowerment, Tribal development, Rural Health and Corporate Volunteering fields. MSL.15

**<u>HEADLINES:</u>**

1. State IT and Industries Minister Sridhar Babu says Telangana is positioning itself to become India’s ‘Aero-Engine Capital’ by 2030.
2. State Labour Minister Vivek says government had set up ATCs in the State to upgrade outdated skill development programmes and improve youth employability.
3. The State Cabinet to meet on Tuesday. Will take a decision on conducting local bodies elections.
4. Low temperatures continue to grip Telangana, Weather department alerts minimum temperatures are likely to be below normal by 3°C to 4°C in isolated pockets of the State in the coming two to three days.

**<u>ORDER:</u>**

SRIDHAR BABU – VIVEK – CABINET – AP – PM-BIRSA MUNDA - **//BREAK//** HIGH COURT – BYPOLL – WEATHER – CRICKET – PIB FACT CHECK – SAJJANAR – OTHER ITEMS IF ANY